క్లుప్తంగా

నేడు గోదావరిఖని బంద్

గోదావరిఖని: అభివృద్ధి పేరిట జరిగే విధ్వంసాన్ని నిరసిస్తూ ఈనెల 3న గోదావరిఖని, ఎన్టీపీసీ ప్రాంతాల్లో చేపట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ సోమవారం కోరారు. చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపకుండా దుకాణాలు కూల్చివేయడం సరికాదన్నారు. వ్యాపార ప్రాంతాల్లో కల్లోలం రేపుతున్న కూల్చివేతలకు నిరసనగా వ్యాపారులు, చిరువ్యాపారులు, కార్మిక, కర్షక, సకలజనులు ఐక్యం కావాలని ఆయన కోరారు.

ట్రాక్టర్లకు జరిమానా

సుల్తానాబాద్: దుర్వాసన వస్తుందనే కాలనీవాసుల ఫిర్యాదు మేరకు పట్టణం నుంచి కోడిఎరువు లోడ్‌తో వెళ్తున్న రెండు ట్రాక్టర్లను మున్సిపల్ అధికారులు సోమవారం పట్టుకున్నారు. ఒక్కో ట్రాక్టర్‌కు రూ.2వేల చొప్పున జరిమానా విధించినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ తెలిపారు.

సైన్స్ ల్యాబ్‌కు విరాళం



ఎంఈవోకు చెక్కు అందిస్తున్న ప్రతినిధులు

ముత్తారం: అడవిశ్రీరాంపూర్ జెడ్పీ హైస్కూల్‌లో సైన్స్ ల్యాబ్ ఏర్పాటు కోసం అన్నపూర్ణ(పాన్) సీడ్ కంపెనీ ప్రతినిధులు రూ.1,50,000 విరాళం ప్రకటించారు. హెచ్‌ఎం, ఎంఈవో ఇరుగురాల ఓదెలకు సోమవారం అందచేశారు. అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ స్రవంతి, సీడ్ ప్రతినిధి తరణ్‌రెడ్డి, ఆర్గనైజర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరణ



తహసీల్దార్‌కు స్వాగతం పలుకుతున్న సిబ్బంది

రామగుండం: అంతర్గాం తహసీల్దార్‌గా తూం రవీందర్, రెవెన్యూ పరిశీలకుడిగా జి.రమేశ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. గతనెల 18న అప్పటి తహసీల్దార్ ఉయ్యాల రమేశ్, రెవెన్యూ పరిశీలకుడు ఓ బాధితుడి నుంచి లంచం తీసుకుంటూ శ్రీధర్ ఏసీబీకి చిక్కిన విషయం తెలిసిందే.

ఎంపీవో..

ముత్తారం: మండల పంచాయతీ అధికారిగా గోవర్ధన్ సోమవారం విధుల్లో చేరారు. కాల్వశ్రీరాంపూర్ నుంచి గోవర్ధన్ రాగా.. ఇక్కడి నుంచి కిరణ్ కాల్వశ్రీరాంపూర్ బదిలీ అయ్యారు. ఎంపీవో గోవర్ధన్ ఎంపీడీవో సురేశ్‌కు రిపోర్టు చేశారు. గోవర్ధన్‌ది ముత్తారం మండలం ఇప్పలపల్లి. గతంలో మండలంలో వీఆర్వో, పంచాయతీ కార్యదర్శిగా పని చేశారు.

నియామకం



నాంపల్లి

సుల్తానాబాద్: స్థానిక సుభాష్‌నగర్‌కు చెందిన ఎనగందుల నాంపల్లి ఆటో ఓనర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యాయుడిగా నియమితులయ్యారు. ఈమేరకు గోదావరిఖనిలో సోమవారం నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు.

బైపాస్ రోడ్డు నిర్మించాలి

రామగిరి(పెద్దపల్లి రూరల్): జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు నిర్మించాలని సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతిపత్రం అందజేసినట్లు జిల్లా కమిటీ సభ్యులు అశోక్, రవీందర్ తెలిపారు. మోదుంపల్లి శ్రావణ్, జిల్లాల ప్రశాంత్, ఎండీ ఖాజా, కల్లెపల్లి సూరజ్, నితిన్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ నిలిపివేయాలి

రామగిరి: రత్నాపూర్ గ్రామ పంచాయతీ మేడిపల్లి శివారులో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం చేస్తున్న భూసేకరణ నిలిపివేయాలని రత్నాపూర్ గ్రామస్తులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

వ్యాసరచన పోటీల్లో ప్రతిభ

పాలకుర్తి: ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో బసంత్‌నగర్ యూనివర్సల్ విద్యార్థిని రోషిణి ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఆమెను హైస్కూల్ నిర్వాహకులు మహమ్మద్ ఇస్మాయిల్, హెచ్‌ఎం సయ్యద్ అఫ్జల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

రైతు రుణమాఫీ జాబితా విడుదల



రుణమాఫీ జాబితాను పంచాయతీ బోర్డుపై అంటిస్తున్న అధికారులు

జూలపల్లి: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో రూ.2లక్షల్లోపు రుణమాఫీ నాలుగో విడత రైతుల జాబితాను మండల వ్యవసాయాధికారి ప్రత్యూష సోమవారం గ్రామ పంచాయతీ నోటీసు బోర్డుల్లో అంటించారు.



విద్యార్థులతో కలిసి భోజనం

రామగిరి: పన్నూర్ గ్రామంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను సోమవారం ఎంపీడీవో శైలజారాణి తనిఖీ చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు, భోజన వసతిపై విద్యార్థులనడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న వంటలు, కూరగాయలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. రికార్డులను తనిఖీ చేశారు. మండల వైద్యాధికారి ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రత్యేకాధికారి మంజు, హెల్త్ అసిస్టెంట్ సీతారామయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, అభి తదితరులు పాల్గొన్నారు.



ఆదర్శ రైతుకు అవార్డు ప్రదానం

రామగిరి: కల్వచర్ల గ్రామానికి చెందిన ఆదర్శ రైతు వేముల వెంకటేశ్వర్లు సోమవారం మిలియనీర్ పురస్కారం అందుకున్నారు. జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ, జాతీయ వ్యవసాయ మాసపత్రిక కృషి జాగరణ సంయుక్తంగా ప్రదానం చేసే మిలియనీర్ పురస్కారానికి వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు. ఢిల్లీలో కిసాన్ మేళాలో జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ అధికారుల చేతుల మీదుగా మెమొంటో అందుకున్నారు.



ఎమ్మెల్యే సతీమణి పూజలు

గోదావరిఖనిటౌన్: స్థానిక శ్రీకోదండ రామాలయంలోని శివాలయంలో సోమవారం సింగరేణి భాస్కర్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీలక్ష్మీగణపతి హోమం కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలిఠాకూర్ హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: యైటింక్లయిన్‌కాలనీలోని విశ్వకర్మ శివాలయంలో సోమవారం ఘనంగా అన్నపూజ నిర్వహించారు. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలిఠాకూర్ హాజరవగా.. ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కార్పొరేటర్ శంకర్‌నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ రాజమౌళి, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

గణిత ప్రతిభాపాటవ పోటీలు



మంథని: గెలుపొందిన విద్యార్థులు

మంథని: జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలకు చెందిన పదోతరగతి నుంచి ముగ్గురు విద్యార్థులకు గణిత ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. మంథనిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో 27 మంది విద్యార్థులు హాజరయ్యారు. గెలుపొందిన విద్యార్థులకు పతకాలు, సర్టిఫికెట్లు అందించారు. దాసరి లక్ష్మి, హరిప్రసాద్, సురేశ్‌కుమార్, భరత్‌రెడ్డి తదితరులున్నారు.

సుల్తానాబాద్: విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు వ్యాసరచన పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందని సుల్తానాబాద్ ఎంఈవో ఆరేపల్లి రాజయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్‌లో గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. మండలంలోని పలు పాఠశాలల పదోతరగతి విద్యార్థులు పాల్గొన్నారు. హెచ్‌ఎం రత్నాకర్‌రెడ్డి, రామకృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, సారయ్య తదితరులున్నారు.

ఎలిగేడు: మండలంలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలకు చెందిన 10వతరగతి విద్యార్థులకు గణిత ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. టీఎంఎఫ్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి జి.శ్రీశైలం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు గణిత ప్రతిభ పోటీలు నిర్వహించారు. ఎంఈవో విజయ్‌కుమార్ బహుమతులు అందజేశారు. సరళ, మల్లేశ్వరరావు, చొక్కరావు, గంగారాం పాల్గొన్నారు.

ఓదెల: ఓదెల హైస్కూల్‌లో విద్యార్థులకు గణిత పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతి గెలుపొందిన గాయత్రిని ఎంఈవో రమేశ్, గణిత ఉపాధ్యాయుడు రాంచందర్ అభినందించారు.

కాల్వశ్రీరాంపూర్: తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో కాల్వశ్రీరాంపూర్ జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన గణిత ప్రతిభాపాటవ పోటీల్లో పలువురు విద్యార్థులు ప్రతిభ చాటి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను ఎంఈవో మహేశ్, హెచ్‌ఎంలు సునీత, సత్యలక్ష్మి, టీఎంఎఫ్ మండల అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి బి.వెంకటస్వామి తదితరులు అభినందించారు.

జ్యోతినగర్: ఎన్టీపీసీ జెడ్పీ హైస్కూల్‌లో సోమవారం మండలస్థాయి గణిత ప్రతిభాపాటవ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెర్కారి శ్రీధర్‌రావు, కిరణ్, రవూఫ్, సంపత్‌రావు, రమేశ్, ప్రేమ్‌కుమార్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ముత్తారం: ముత్తారంలో గణిత టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులు ప్రతిభ చూపారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసినట్లు ఎంఈవో ఓదెలు తెలిపారు.

సీఎం సభ విజయవంతం చేయాలి



ఎలిగేడులో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఎలిగేడు: ఈనెల 4న జిల్లా కేంద్రంలో పర్యటించనున్న ముఖ్యమంత్రి రేవంత్ పర్యటన, సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, యూత్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావు, కొండ తిరుపతిగౌడ్, దేవరాజు, కోరుకంటి వెంకటేశ్వర్‌రావు, భూర్ల వెంకటసత్యం, అమ్ముల రమేశ్, బాలుసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్: సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలుక సతీశ్ కోరారు. మండల కేంద్రంలోని శాస్త్రినగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దామోదర్‌రావు, ముస్త్యాల రవీందర్, సాయిరి మహేందర్, సాయిరి పద్మ పాల్గొన్నారు.

కమాన్‌పూర్: సీఎం సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. రొంపికుంట గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్రపటాలకు రైతులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, మాజీ సర్పంచ్ కటకం రవీందర్, నాయకులు కట్కం నారాయణ, కోల నర్సగౌడ్, గుమ్మడి సతీశ్, చిందం సతీశ్, శ్రీమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రామగిరి(పెద్దపల్లి రూరల్): సీఎం సభకు రైతులు హాజరు కావాలని మండల వ్యవసాయ అధికారి అలివేణి ఒక ప్రకటనలో తెలిపారు.

ఓదెల: ముఖ్యమంత్రి సభకు మండలం నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని నాయకుడు గట్టుయాదవ్ సోమవారం కోరారు.

ముత్తారం: సీఎం సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పిలుపునిచ్చారు. సోమవారం ముత్తారంలో కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడారు. యాదగిరిరావు, తూటి రఫీ, మద్దెల రాజయ్య, బియ్యని శివకుమార్, బక్కతట్ల వినీత్, గాదం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు అభినందన



ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్‌కు మిఠాయిలు తినిపిస్తున్న నాయకులు

రామగుండం: ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా సోమవారం కాంగ్రెస్ అంతర్గాం మండల ప్రతినిధులు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్‌ను కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి మిఠాయిలు తినిపించి అభినందించారు. పెంద్రు హన్మాన్‌రెడ్డి, పెండ్యాల మహేశ్, గాదె సుధాకర్, ఉరిమెట్ల రాజలింగం, ఎనగందుల శ్రీనివాస్, శ్రీకాంత్, మద్ది తిరుపతిగౌడ్, పూదరి సత్తయ్యగౌడ్, గుంట లక్ష్మణ్, బర్పటి శ్రీనివాస్, కాసర్ల మల్లేశ్ తదితరులున్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖనిటౌన్: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూచిపూడి నృత్య శిక్షణ ఇవ్వాలనే లక్ష్యంతో స్థానిక కళాకారిణి గుమ్మడి ఉజ్వల స్థాపించిన నృత్యఖని ఆర్ట్ అకాడమీ సంస్థ ద్వారా ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ సోమవారం ఆవిష్కరించారు.

'హామీల అమలుపై ప్రశ్నిద్దాం'

జూలపల్లి: గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈనెల 4న పెద్దపల్లి పర్యటనకు వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డిని అడుగుదామని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రఘువీర్‌సింగ్ అన్నారు. బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కంది చొక్కారెడ్డి, నాయకులు మల్లేశ్ యాదవ్, చొప్పరి శేఖర్, పొలగాని సతీశ్, పూరెల్ల గంగయ్య, కన్నం రమేశ్, ర్యకం భాస్కర్, ఓదెలు, కొత్త శ్రీధర్ తదితరులు ఉన్నారు.

పూర్తి కావస్తున్న సర్వే డాటా ఎంట్రీ



పరిశీలిస్తున్న ఎంపీడీవో పద్మజ

జూలపల్లి: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఇంటింటి సమగ్ర సర్వే వివరాలను ఎంపీడీవో కార్యాలయంలో కంప్యూటర్లలో నమోదు చేయడం చకచకా కొనసాగుతోంది. 92 శాతం కంప్యూటరీకణ పూర్తయినట్లు ఎంపీడీవో పద్మజ వివరించారు.

సంక్షిప్త వార్తలు

కాంగ్రెస్‌లో చేరిక

కాల్వశ్రీరాంపూర్: గంగారం గ్రామ పంచాయతీ ఊశన్నపల్లె గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, గంగారం మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణరెడ్డి నేతృత్వంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు తన నివాసంలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సింగిల్‌విండో డైరెక్టర్ ముస్కు శ్రీనివాస్, నాయకులు కూస సతీశ్, కొనుకటి శ్రీకాంత్, మేడి శంకర్, ఆవుల తిరుపతి, ముప్పె రాజ్‌కుమార్ తదితరులున్నారు.

కూలి రేట్లు పెంచాలి

సుల్తానాబాద్: రైస్ మిల్ మహిళా కార్మికులకు కూలి రేట్లు పెంచాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని శాస్త్రినగర్‌లో ఉన్న టీఎన్జీవో భవనం వద్ద రైస్ మిల్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు తాండ్ర అంజయ్య అధ్యక్షతన జరిగింది. రైస్ మిల్ మహిళా కార్మికుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా తాండ్ర అంజయ్య, అధ్యక్షురాలిగా గున్నాల అన్నపూర్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ధోని రమ, ఉపాధ్యక్షులుగా న్యాతరి లక్ష్మి, ఇరికిల వెంకటమ్మ, జనగారి ఈశ్వరి, మంతిని సుధా, సులోచన, సరోజన, భూమక్క, ప్రధాన కార్యదర్శిగా తుడిచర్ల సలోని, కోశాధికారిగా కల్వల శోభ, సభ్యులుగా విజయ, గుజేటి లక్ష్మి, అంబాల పద్మ ఎన్నికయ్యారు.

మహాసభలను విజయవంతం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ: ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగే ఏఐడీఆర్‌ఎం రెండో జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్‌పీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందు కూరి రాజారత్నం కోరారు. స్థానిక షాపింగ్ కాంప్లెక్స్ ఏరియా అంబేడ్కర్ విగ్రహం వద్ద మహాసభల ప్రచార పోస్టర్ ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. నాయకులు ఆంజనేయులు, సామ్సన్, చంద్రశేఖర్, అశోక్, కుమార్, దేవరాజ్, శ్రీనివాస్, రాజయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాల, మాదిగల మధ్య చిచ్చు పెట్టేందుకే సింహగర్జన

మంథని: హైదరాబాద్‌లో సింహగర్జన పేరుతో ఏర్పాటు చేసిన సభ మాల, మాదిగల మధ్య చిచ్చు పెట్టడానికేనని మాదిగ మిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటగిరి పాపన్న, మాదిగ సంఘ నాయకుడు ఇరుగురాల సంతోష్ అన్నారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇరుగురాల ప్రసాద్, పోడేటి బాపు, వెంకటస్వామి, గాడెపు పోశం, లింగయ్య, ఆరెపల్లి బాణయ్య, పుల్లూరి పీరయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలు ఎంతో ఉపయోగం

రామగిరి(పెద్దపల్లి రూరల్): విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను కంఠస్థం చేస్తే అందులోని సారాంశం జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ స్వరూప్‌కిరణ్‌గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వైశ్యభవన్‌లో నిర్వహించిన భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీల్లో పాల్గొన్న పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. జిల్లాలోని 22 పాఠశాలలకు చెందిన 130 మంది విద్యార్థులు పాల్గొనగా.. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకంతోపాటు బహుమతులు అందజేశారు. జిల్లా విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్, జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం, ప్రఖండ ఉపాధ్యక్షుడు ఆసరి రమేశ్, ప్రఖండ సత్సంగ ప్రముఖ్ బొమ్మకంటి రవి, మురళీమోహన్, రాజేందర్, తిరుమల, తారాబాయి, కవిత, వేదశ్రీ పాల్గొన్నారు.

ఆయన నేత్రాలు సజీవం

కోల్‌సిటీ: గోదావరిఖని ద్వారకానగర్‌కు చెందిన దొంగరి బాలకృష్ణ(36) నేత్రాలను సోమవారం కుటుంబ సభ్యులు దానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించారు. కారు డ్రైవర్‌గా పని చేస్తున్న బాలకృష్ణ ఆర్థిక ఇబ్బందులు తదితర కారణాలతో శనివారం ఇంట్లో ఉరివేసుకోగా.. గమనించిన కుటుంబ సభ్యులు జీజీహెచ్ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతుడి నేత్రాలను కుటుంబ సభ్యుల అంగీకారంతో సోమవారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్‌కు పంపించారు.

అపోహలు వీడండి.. నేత్రదానం చేయండి

కోల్‌సిటీ: అపోహలు వీడి మరణాంతరం నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్ లింగమూర్తి పిలుపునిచ్చారు. గోదావరిఖని అడ్డగుంటలోని రాజీవ్‌నగర్‌కు చెందిన కుందారపు కనకయ్య అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ గత నెల 22న మృతిచెందాడు. ఆయన నేత్రాలను కూతురు పోరండ్ల శారద దానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. సోమవారం కనకయ్య సంస్మరణ సభను వారి నివాసంలో సదాశయ ఫౌండేషన్, రామగుండం లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. అభినందన పత్రాన్ని అందజేశారు.



ఫెర్టిలైజర్‌సిటీ: ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధి రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురంలో ప్రధాన కూడలిలో ఆరు నెలలుగా 25 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఆర్‌ఎఫ్‌సీఎల్ కర్మాగారంలో వివిధ రాష్ట్రాల కూలీలు పని చేస్తున్నారు. గ్రామంలో అపరిచితులు సంచరించినప్పుడు గుర్తించేందుకు వీలుగా సీసీ కెమెరాలు ఉపయోగకరంగా ఉంటాయి. ఆరు నెలలుగా గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పని చేయడం లేదని గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి సీసీ కెమెరాలు పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
ఉదయ్‌కిరణ్, ఎస్సై, ఎన్టీపీసీ, సెల్ నం.: 8712656526

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

సెక్యూరిటీ గార్డుకు అభినందన



నగదు అవార్డు అందిస్తున్న జీఎం వెంకటయ్య

గోదావరిఖని: విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించి చోరీని నివారించిన సెక్యూరిటీ గార్డు ఆనందరావును ఆర్జీ–2 జీఎం వెంకటయ్య సోమవారం అభినందించారు. తన చాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో క్యాష్ అవార్డుతోపాటు ప్రశంసాపత్రం అందజేశారు. వకీల్‌పల్లి ప్రాజెక్ట్ అధికారి నెహ్రూ, డీజీఎం (పర్సనల్) అనిల్‌కుమార్, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, సివిల్ డీజీఎం ధనుంజయ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ పి.రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మారుపేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలి

గోదావరిఖని: ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పడుతున్న సింగరేణి కార్మికుల మారుపేర్ల మార్పు సమస్యపై ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు, ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాయకులు ఎడ్ల రామచందర్, జి.రాములు, జైపాల్‌సింగ్, రాజేందర్, ఐ.కృష్ణ, నరేశ్, రాయమల్లు, పోచమల్లు, రాజయ్య, గుండేటి మల్లేశం, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ అలవెన్స్ చెల్లించాలి

గోదావరిఖని: అండర్ గ్రౌండ్ అలవెన్స్‌ను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. సోమవారం గని అధికారులకు వినతిపత్రం అందజేశారు. నాయకులు మామిడి మహేందర్, బొట్ల సంపత్, బొంత రాజు, అడ్లకొండ నరేశ్, ఎర్రోళ్ల విజయ్, నర్సింగరావు, అరవింద్, కావేరి రాకేశ్, మనోహర్, నాగరాజు, రమేశ్, వెంకటేశ్, గణేశ్ పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌తో భేటీ



రామగుండం: అంతర్గాం తహసీల్దార్ రవీందర్ సోమవారం అదనపు కలెక్టర్ వేణును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు.

నగదురహిత లావాదేవీలపై అవగాహన తప్పనిసరి

మంథని: నగదురహిత లావాదేవీలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని కేడీసీసీ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత–నగదురహిత లావాదేవీలపై పుట్టపాక గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేడీసీసీ బ్యాంక్ మంథని మేనేజర్ కె.ఉదయశ్రీ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నందున ఏటీఎం పిన్ నంబర్లు, ఓటీపీ పాస్వర్డు ఇతరులతో చెప్పొద్దన్నారు. బ్యాంక్ డీఈ దిలీప్, అసిస్టెంట్ మేనేజర్లు పోతరాజు సతీశ్, బూడిద వసంత తదితరులున్నారు.

విద్యార్థినులకు అన్నదానం

మంథని: మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం పుట్టిన రోజు సందర్భంగా కళాశాలలో విద్యార్థినులకు సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఇంటర్ విద్యాధికారిణి కల్పన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

అన్న పూజ

ఫెర్టిలైజర్‌సిటీ: ఫర్టిలైజర్‌సిటీ టౌన్‌షిప్‌లోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం ఆలయ అర్చకుడు కర్నే అశోక్‌శర్మ ఆధ్వర్యంలో అన్న పూజ ఘనంగా నిర్వహించారు.

అయ్యప్పస్వామికి సన్మానం

రామగిరి: అయ్యప్ప మాల ధరించి 48 రోజులపాటు శబరిమల సన్నిధానానికి మహా పాదయాత్ర చేపట్టిన తోట్ల ప్రసాద్‌ను శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు సన్మానించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్, నాయకులు చిందం మహేశ్, ఆరెల్లి కొంరయ్య, మైదం వరప్రసాద్, ముస్త్యాల శ్రీనివాస్, కాటం సత్యం, వేగొలపు శ్రీనివాస్, గిరివేని రాములుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రత్నాపూర్ గ్రామానికి చెందిన దర్ముల రాజసంపత్ పాదయాత్ర చేసి రాగా.. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, బీఆర్‌ఎస్ నాయకులు సన్మానం చేశారు.

అభివృద్ధి ఓర్వలేకే విమర్శలు

గోదావరిఖని: రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్ చేస్తున్న అభివృద్ధి పనులు ఓర్వలేకే బీఆర్‌ఎస్ నాయకులు విమర్శలకు దిగుతున్నారని కాంగ్రెస్ నేత మోహిత్ సన్నీ ఆగ్రహం వ్యక్తం చేశారు.